నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 11 సంచిక: 436 | బుధవారం, 7 ఆగస్టు 2024 | పేజీలు - 6 | వెల: 3/-




### వ్యక్తిగత భద్రత విషయంలో

## హైకోర్టును ఆశ్రయించిన జగన్



వాస్తవ తెలంగాణ న్యూస్: సెక్యూరిటీ పెంచాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. కూటమి ప్రభుత్వం వచ్చాక తనకు సరిగా సెక్యూరిటీ కల్పించట్లేదని%ొ% తనకు కేటాయించిన వాహనం కూడా సరిగా లేదంటూ పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. తనకు ఉన్న సెక్యూరిటీని కొనసాగించేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని వైఎస్ జగన్ పిటిషన్‌లో కోరారు. రిపేర్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తనకు ఇచ్చారంటూ కోర్టుకు కొన్ని ఆధారాలు అందజేశారు. ఇక జగన్ పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం%ొ %త్వరలోనే విచారణ చేపట్టే అవకాశం కనిపిస్తోంది. ఇక కావాలనే తనను కూటమి ప్రభుత్వం.. టార్గెట్ చేస్తుందని ఫైర్ అయ్యారు జగన్. జగన్ అధికారంలో ఉన్నప్పుడు హై సెక్యూరిటీ ఉండేది. తాడేపల్లి నివాసం దగ్గర పెద్ద ఎత్తున సెక్యూరిటీ పనిచేసేది. జగన్ ఇంటికి వెళ్లే దారిలోనూ చెక్ పోస్టులు ఉండేవి. సుమారు 300 మంది రక్షణలో జగన్ ఉండేవారు. అయితే ఏపీలో పాలన మారడంతో.. ఆయన సెక్యూరిటీ విషయంలోనూ మార్పులు జరిగాయి. పెద్ద ఎత్తున సెక్యూరిటీని తొలగించారు. దీంతో ప్రైవేట్ సెక్యూరిటీని పెట్టుకున్న ఆయన%ొ % ప్రభుత్వ తీరుపై నిప్పులు కక్కుతున్నారు. ఏపీలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా%ొ% కావాలనే తన సెక్యూరిటీ విషయంలో ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. తనకు గతంలో ఉన్న భద్రతను కొనసాగించాలన్నారు. ప్రాణహాని ఉన్న అంశాన్ని కూడా పరిశీలించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ%ొ% హైకోర్టును ఆశ్రయించారు. మొత్తంగా%ొ% సెక్యూరిటీ విషయంలో జగన్ హైకోర్టుకు వెళ్లడం చర్చనీయాంశమైంది.

## బంగ్లాదేశ్ పార్లమెంట్ రద్దు..

### తాత్కాలిక ప్రభుత్వానికి సారథ్యం వహించనున్న మహ్మద్ యూనస్..!





వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రధాని షేక్ హసీనా రాజీనామా అనంతరం బంగ్లాదేశ్‌లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ ఈ ఏడాది జనవరి 7న ఏర్పాటైన షేక్ హసీనా ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని రద్దు చేశారు. త్రివిధ దళాల అధిపతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు, విపక్ష వ్యతిరేక ఉద్యమ నేతలతో బంగ్లాదేశ్ అధ్యక్షుడు చర్చలు జరిపారు. అనంతరం పార్లమెంట్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడి కార్యాలయంలో ఓ ప్రకటనలో పేర్కొంది. మరో వైపు బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానున్నది. ఈ ప్రభుత్వానికి నోబెల్ శాంతి పురస్కారం గ్రహీత మహ్మద్ యూనస్ సారథ్యం వహించనున్నారు. ఇందుకు ఆయన అంగీకరించినట్లుగా పలు మీడియా సంస్థలు తెలిపాయి. 84 సంవత్సరాల ఆర్థిక వేత్త విద్యార్థి నేతల అభ్యర్థన మేరకు ఆయన తాత్కాలిక ప్రభుత్వానికి అధిపతిగా కొనసాగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నాయి. మరో వైపు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, కీలక ప్రతిపక్ష నేత ఖలీదా జియా జైలు నుంచి విడుదలయ్యారు. ప్రధానిగా షేక్ హసీనా రాజీనామా అనంతరం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆమెను జైలు నుంచి విడుదల చేయాలని ప్రెసిడెంట్ షహబుద్దీన్ ఆదేశించారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (%దీపీ%) చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియాను తక్షణమే విడుదల చేయాలని సమావేశం నిర్ణయించారు. ఈ క్రమంలో అధ్యక్షుడి ఆదేశాల జారీ చేసిన కొద్దిగంటల్లోనే ఆమె విడుదలయ్యారు. మాజీ ప్రధాని 2018లో అవినీతి కేసులో అరెస్టయ్యారు. గతకొంతకాలంగా ఆమె ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. 2.50లక్షల డాలర్ల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆమెపై అభియోగాలను మోపారు. అవినీతి ఆరోపణలను బీఎన్‌పీ ఖండించింది. జియా 1991-1996 వరకు, 2001-2006 వరకు బంగ్లాదేశ్ ప్రధానిగా పని చేశారు. ఆమె 1996 సార్వత్రిక ఎన్నికల్లో కూడా విజయం సాధించగా, హసీనా అవామీ లీగ్‌తో సహా ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలను బహిష్కరించాయి. దాంతో ఖలిదా ప్రభుత్వం 12 రోజుల పాటే కొనసాగింది. ఆ తర్వాత తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఖలీదా జియా లివర్ సిర్రోసిస్, కీళ్లనొప్పులు, మధుమేహం, కిడ్నీ, ఊపిరితిత్తులు, గుండె, కళ్లకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు.

## స్థానికత విషయంలో

## అనుమానాస్పదంగా ప్రభుత్వ తీరు

### : కేటీఆర్



హైదరాబాద్ , వాస్తవ తెలంగాణ న్యూస్ : మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా అని కాంగ్రెస్ సర్కార్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తున్నదని విమర్శించారు. జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు ప్రభుత్వం వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లే ఉన్నాయని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 9 నుంచి 12 తరగతి వరకు రాష్ట్రంలో చదివిన విద్యార్థులే స్థానికులు అవుతారని ప్రభుత్వం చెబుతున్నదని, దీని ప్రకారం చాలా మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులే తెలంగాణలో లోకల్ అవుతారని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఉన్నందున ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల చాలా మంది ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారని వెల్లడించారు. కొత్త నిబంధనల ప్రకారం వారంతా తెలంగాణలో లోకల్ అవుతారన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో చదివే మన విద్యార్థులు నాన్ లోకల్ అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. 2023-24 విద్యాసంవత్సరం వరకు 6 నుంచి 12 తరగతి వరకు నాలుగేండ్లు గరిష్ఠంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా గుర్తించాం. దాని కారణంగా మన విద్యార్థులు ఇంటర్మీడియేట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ వారు లోకల్‌గానే పరిగణించబడే వారు. తాజాగా ప్రభుత్వం చెబుతున్న కొత్త నిబంధనల ప్రకారమైతే వేలాది మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ అవుతారు. దీంతో మన విద్యార్థులు మెడిసిన్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా.. గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "మెడికల్ సీట్లలో లోకల్‌కు కోత.." పేరుతో నమస్తే తెలంగాణ పేపర్‌లో వచ్చిన వార్త క్లిపింగ్స్‌ను కేటీఆర్ షేర్‌చేశారు.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు..

### ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణశాఖ



వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.

## తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు : భగవంత్ మాన్



వాస్తవ తెలంగాణ న్యూస్ : మోదీ సర్కార్ అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు కానీ ఆయన ఆలోచనలను మీరు ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. హొషియార్పూర్‌లో భగవంత్ మాన్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు. ప్రజలను నిరంకుశంగా అణిచివేస్తే వారు కొన్నేండ్ల పాటు మౌనం దాల్చవచ్చని కానీ 20 ఏండ్ల అనంతరం వారు మేల్కొంటే ఏం జరుగుతుందో ఇవాళ బంగ్లాదేశ్‌లో చూస్తున్నామని చెప్పారు. ప్రజల ఆగ్రహం కట్టలుతెంచుకోవడంతో బంగ్లాదేశ్ ప్రధాని తన పదవికి రాజీనామా చేసి అరగంటలోనే పారిపోయారని చెప్పారు. ప్రధాని నివాసం నుంచి ప్రజలు వస్తువులను తీసుకువెళ్లారని చెప్పారు. దీర్ఘకాలం ప్రజలను వేధిస్తే ఇదే జరుగుతుందని హెచ్చరించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, కానీ మీరు మీ సొంత కుటుంబాలకు మేలు చేయడంలో తలమునకలయ్యారని, ఇందుకు బంగ్లాదేశ్ ఉదంతమే గొప్ప పాఠమని భగవంత్ మాన్ అన్నారు.

# 5 కిలోలకు పైగా గంజాయి సీజ్ నిందితుల అరెస్ట్



ఉప్పల్, ఆగస్టు 6( వాస్తవ తెలంగాణ ): నాగోల్ జైపురికాలనీలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. జైపురి కాలనీ కాలనీలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లి అప్పన్నపేటకు చెందిన ఆకుల మిత్ర చైతన్య, పెద్దపల్లి నిట్టూరుకు చెందిన మహమ్మద్ రఫీ లతీఫ్ లను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకోగా వారి వద్ద 100 గ్రాముల గంజాయి దొరికింది. నిందితులు ఇచ్చిన సమాచారంతో మీర్పేట ద్వారకామాయి కాలనీలోని సిరిసిల్ల ఎల్లందుకుంటకు చెందిన ధమ్మని అరవింద్, పెద్దపల్లి శాంతినగర్ చెందిన బండ సాయి చరణ్ నివాసముంటున్న ఇంటిలో సోదాలు చేయగా 5.317 కిలోల గంజాయి పట్టుబడింది. నలుగురు నిందితులు సీలేరు ఆంధ్రప్రదేశ్ బోర్డర్ నుంచి గంజాయి తీసుకువస్తున్నారు. 4 వేలకు కిలో చొప్పున అక్కడ కొనుగోలు చేసి హైదరాబాద్ కు తీసుకువచ్చి చిన్న ప్యాకెట్లను తయారు చేసి విక్రయాలు కొనసాగిస్తున్నారు. వచ్చిన డబ్బులు నలుగురు నిందితులు సమానంగా పంచుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఆకుల మిత్ర చైతన్య, మహమ్మద్ లతీఫ్, దమ్మని అరవింద్ లను అరెస్టు చేయగా బండి సాయి చరణ్ పరారీలో ఉన్నారని తెలిపారు. ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. ఓంకార్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, పి నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు.

# ఉప్పల్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







ఉప్పల్, ఆగస్టు 6( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గంలోని రామకృష్ణ నగర్, విద్యా మారుతి కాలనీలలో కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్ల పనులను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి ప్రారంభించారు.విద్య మారుతి కాలనీ 320 మీటర్ల రోడ్డు,రామకృష్ణ నగర్ 345 మీటర్ల రోడ్డు పనులను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన నిధులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. కీర్తి, సైట్ ఇంజనీర్ ప్రశాంత్, విద్య మారుతి కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు అలవాడాలి



-ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యతపై అవగాహన ఉండాలి

-సెయింట్ మేరీస్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సిసిలియా

(గూడూరు, వాస్తవ తెలంగాణ) : విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలతో పాటు ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యత పై విద్యార్థులకు అవగాహన ఉండాలని సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సిసిలియా పేర్కొన్నారు. మంగళవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోఉన్న సెయింట్ మేరీస్ బాలికల జూనియర్ కళాశాలలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య యుతంగా జరుగుతున్న ఎన్నికల లాగా ముందు రోజు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లను ప్రకటించారు. ప్రెసిడెంట్ గా సీనియర్ ఇంటర్ నుండి ముగ్గురు, వైస్ ప్రెసిడెంట్ గా జూనియర్ ఇంటర్ నుండి ముగ్గురు పోటీ పడ్డారు. వారిలో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లను విద్యార్థినులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఓటు వేసేందుకు విద్యార్థులు క్యూ లైన్ లో నిలబడి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లకు వేరువేరుగా బ్యాలెట్ పేపర్లు తీసుకొని సార్వత్రిక ఎన్నికలు లాగా రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి నచ్చిన వారికి ఓటు వేశారు. ఈ ఎన్నికల ప్రక్రియను అధ్యాపకులు, సిబ్బంది పర్యవేక్షించారు. ఓటింగ్ అనంతరం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటించారు. ప్రెసిడెంట్ గా సిహెచ్ గాయత్రి 114 ఓట్లు సాధించి ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ కే హమీదా సాదఫ్ 147 ఓట్లు సాధించి ఎన్నికయ్యారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

# జిన్నారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన అదరపు ఎస్పి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం పోలీస్ స్టేషన్ ను అదరపు ఎస్పీ సంజీవరావు మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డి ఎన్నిక

సూర్యాపేట టౌన్,ఆగస్టు06( వాస్తవ తెలంగాణ న్యూస్): సూర్యాపేట పట్టణ కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు స్థానిక కిరాణం అండ్ ఫాన్సీ మర్చంట్ అసోసియేషన్ బిల్డింగ్ నందు నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డి ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా పాలవరపు నర్సింహ రావు, కోశాధికారి గా చల్లా విశ్వనాధం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు గా వెంపటి రమేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వెంపటి పురుషోత్తం, ధా0డ్గే సుభాష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెన్న రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ తన ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. కిరాణ ఫ్యాన్సీ వర్తకుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. మిగిలిన కమిటీని త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత కమిటీ అధ్యక్షులు బొమ్మిడి



లక్ష్మినారాయణ, గౌరవ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ , పెద్దసంఖ్యలో వ్యాపారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పచ్చదనం మనందరి బాధ్యత: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :మన ఇంటితో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉ ంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలను సంరక్షిస్తే మనం పర్యావరణాన్ని రక్షించుకున్నట్లేనని తెలిపారు. ఎవరైనా మొక్కను నరకడమంటే మనిషిని చంపడంతో సమానమని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, డిఎల్ పిఓ సతీష్, ఏఈ ఆర్ డబ్ల్యూఎస్, ఏపీవో నాగభూషణం, ఏపిఎం భీమయ్య, టిఏ లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# మహిళా భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం





-చొరవతీసుకోవాలంటూ గవర్నర్ కు వినతిపత్రం సమర్పించిన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 6 ( వాస్తవ తెలంగాణ ): రాష్ట్రంలో అనునిత్యం ఆడబిడ్డలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదని మహిళలపై జరుగుతున్న సంఘటనలను ఆపేందుకు తమ జోక్యం అవసరమని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఒక అత్యాచార సంఘటన మరువకముందే మరొక సంఘటన జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి గురించి మరియు ఎన్ సి ఆర్ బి డేటా ప్రకారం 2023 లొ తెలంగాణ లో నేరల రేటు 12%కి పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల నుంచి ప్రయాణికుల వరకు మహిళలకు రక్షణ లేదని వారం రోజుల క్రిందట రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిఒడ్డున మలక్ పెట్ లో ఉన్న అంధుల హాస్టల్ ఉన్నటువంటి అంధ బాలికపైన స్కావెంజర్ అత్యాచారానికి పాల్పడడం జరిగింది, వనస్థలీపురం లో ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్పై సామూహిక అత్యాచారం, ఓ.యూ పి.ఎస్ పరిధిలో ప్రయాణీకురాలిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ అఘాయిత్యం, షాద్ నగర్ పి ఎస్ లో విచారణ అంటూ దళిత మహిళా పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షరహితంగా కొట్టిన తీరును, నల్లగొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై అత్యాచారం గత కొన్ని రోజుల వ్యవధిల్లోనే సుమారుగా 20 పైగా అత్యాచార ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డాక్టర్ శిల్పారెడ్డి మెమోరాండం లో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని చాలా సార్లు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా జోక్యం చేసుకుంటే తప్ప మహిళలపై నేరలకు పాల్పడిన నిందితులపై ఎటువంటి కేసులు నమోదు కాలేదన్నారు. అందువల్ల, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నివేదిక సమర్పించాలని, అలాగే శాంతిభద్రతలను కఠినతరం చేసేందుకు అవసరమైన సూచనలను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించే విషయంలో జోక్యం చేసుకోవాలని బిజెపి మహిళా మోర్చా విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# ఉప్పల్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, ఆగస్టు 6( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గంలోని రామకృష్ణ నగర్, విద్యా మారుతి కాలనీలలో కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్ల పనులను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి ప్రారంభించారు.విద్య మారుతి కాలనీ 320 మీటర్ల రోడ్డు,రామకృష్ణ నగర్ 345 మీటర్ల రోడ్డు పనులను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన నిధులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. కీర్తి, సైట్ ఇంజనీర్ ప్రశాంత్, విద్య మారుతి కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మంగళవారం పూజలు

## విశేష పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు ధరూరి రామానుజాచార్యులు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 06 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకొని దరూరీ రామానుజ చార్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషేకం నిర్వహించి అష్టోత్తర శతనామాలతో నాగవల్లి దళార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దరురి రామానుజ చార్యులు మాట్లాడుతూ శ్రావణ మంగళవారాలు, ప్రత్యేక పర్వదినాల్లో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సకల కార్య సిద్ధి చేకూర్చడానికి ఇక్కడ స్వామివారికి 11 ప్రదక్షిణలు నిర్వహిస్తే అన్ని శుభాలు జరుగుతాయి అన్నారు. భక్తులకు సంఖ్యలో పాల్గొని స్వామి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధరూరి శ్రీధరాచార్యులు, ఫణి కుమార్ చార్యులు తదితరులు పాల్గొన్నారు సంతోషిమాత దేవాలయంలో శ్రావణ మంగళవారాన్ని పుర-స్కరించుకొని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మంగళ గౌరీ పూజలు ఘనంగా నిర్వహించారు. క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు వడమాల సేవ నిర్వహించి అష్టోత్తర నామ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ బట్టారం వంశీకృష్ణ శర్మ కమిటీ సభ్యులు యామా వెంకటేశ్వర్లు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం



# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం

సూర్యాపేట కలెక్టరేట్,ఆగస్టు 06 (వాస్తవ తెలంగాణ న్యూస్) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బి. ఎస్. లత మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, ఆర్థికశాస్త్రంలో పీహెచ్డి పట్టా పొంది, ప్రిన్సిపాల్గా, రిజిస్ట్రార్గా పనిచేసి కాకతీయవిశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొంది, 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారని. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నదని, జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణ నినాదాన్ని వినింపించిన పోరాట శీలి అని ఆయనను యువత మరియు ఉద్యోగులంతా



స్ఫూర్తిగా తీసుకొని, తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ ఆశయాలను ముందుకు తీసుకోని పోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ హేమమాలిని, శ్రీలత, పద్మారావు జిల్లా అధికారులు%స్ఒశీ% శంకర్, %ఎజూశీ%ఎల్. కిషన్, %ఎఎంశీ% లత, శ్రీనివాస రావు, టి.ఎన్.జి.వో. జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, నరహరి,సిబ్బంది, ఉ





# ఒకే కుటుంబంలో ఇద్దరికి గెజిటెడ్ జాబ్స్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: మండలంలోని వలక్ష్మాపురం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బోడ కృష్ణయ్య కళమ్మ కుమారులు బాలరాజు, నవీన్ లు ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన ఏఈఈ ఫలితల్లో ఆర్ అండ్ బి ఏఈఈ గెజిటెడ్ జాబ్స్ పొందారు. వీరిద్దరూ నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామ ప్రజలు తల్లిదండ్రులు అనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తుంది అని పేర్కొన్నారు.తమ కుమారులు ఇద్దరు ఒకే సరి ప్రభుత్వ ఉద్యోగలు సాధించడంతో తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు, గ్రామానికి చెందిన విద్యార్థి ఎంపికతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సూర్యాపేట టౌన్,ఆగస్టు 06 (వాస్తవ తెలంగాణ న్యూస్) :సూర్యాపేట జిల్లా కేంద్రంలో 126 సర్వే నెంబర్లు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలి.ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీజేఎస్ నాయకులు కుంట్ల ధర్మార్జున్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రము లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను ఐక్యం చేయడంలో ఆయన ఆలోచన విధానం సైద్ధాంతిక స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కలను చూడకుండానే ఆయన మన నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పటికీ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రజాయుద్ధనాక గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్ ల ఆశయ సాధనకు కృషి చేయడమే మనం వారికి ఇచ్చే నివాళి



అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 126 సర్వే నెంబర్లలో పెద్దలు ఆక్రమించిన భూములను ఉద్యమకారులకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు కందుల రమేష్, నాయకులు దొండ శ్రీను, గోవర్ధన్, అంజయ్య, మీర్ అక్బర్, విజయ్, సికిందర్, బాబా, లింగరాజు, బత్తిని వెంకటేష్, భారీ ఖాన్, తన్నీరు వాసుదేవ్, గజ్జల వెంకట్ రెడ్డి, ఉన్న సత్యనారాయణ, రఫీ, శ్రీకాంత్, బొడ్డు శంకర్, కే లింగయ్య, కందిమల్ల శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి.



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90 వ జయంతి సందర్భంగా, వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెంబర్ 28 లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ సభ్యులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా వివేకనంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి రూపురేఖలు దిద్ది ప్రత్యేక రాష్ట్రా ఏర్పాటు అవశక్తను సమాజానికి తెలియజేసిన మహా పురుషుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, వెంకటరమణ, లచ్చయ్య, సత్యనారాయణ, బబ్బి, తదితరులు పాల్గొన్నారు.

# జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్వారెడ్డి కి ఘనంగా సన్మానం

**-అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా శాలువా, మెమెంటో లతో ఘనంగా సన్మానించిన లయన్ నివేదన్ గుజరాతి**

ఆర్మూర్ ఆగస్టు 06, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఇటీవలే ఆర్మూర్ ఎసిపి బస్వారెడ్డి అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొందిన శుభ సందర్భంలో వారికి జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా, మెమెంటో లతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందనీ జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి %ఎుట% తెలిపారు అనంతరం బస్వరెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరముల క్రితం ఆర్మూర్ సబ్ డివిజన్ లో తాను %హ×% గా మరియు %జ×% గా పటిష్టంగా విధులు నిర్వహించానని మళ్ళీ ఇటీవలే ఏసిపి హోదాలో ఆర్మూర్ వచ్చి విధులు నిర్వహిస్తూనే మళ్ళీ అడిష్నల్ ఎస్పీ గా పదోన్నతి పొందడం చాలా సంతోషదాయకం అని అన్నారు అదేవిధంగా ఆర్మూర్ ప్రజలతో మంచి స్నేహాన్ని కూడా పొందినానని వారు కొనియాడారు ఇట్టి సన్మానం ఏర్పాటు చేసిన లయన్ నివేదన్



కు మరియు ఫౌండేషన్ ప్రతినిధులకు వారు ధన్యవాదములు తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డి జె దయానంద్, రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ మాజీ అధ్యక్షులు ప్రవీణ్ పవార్, జెస్సు ఆనంద్, బొచ్కర్ వేను,బెల్దారి శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆల్జాపూర్ రాజేశ్వర్,డీజే.సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఐదో వార్డులో సమస్యలు పరిష్కరించాలని వినతి




వాస్తవ తెలంగాణ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మున్సిపల్ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్ ఆధ్వర్యంలో కాలనీవాసులు కమిషనర్ మంగతాయారు ను కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఏఈఈ కిష్టయ్యను నేడు వార్డులో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు.

# గద్దర్ అన్న ఆశయాలను కొనసాగిద్దాం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి భువనగిరి: తన జీవితాంతం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు గద్దర్ అన్న ఆశయాలను కొనసాగించాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,పీ సీ సీ డెలిగేట్ తంగెళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్దర్ అన్న ఉద్యమాలు భువనగిరి ప్రాంతానికి చాలా దగ్గరి సంబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు కొడారి వెంకటేష్, బర్రె సుదర్శన్, గోద వెంకటేశ్వర్లు,ఎండి జలీల్, సలావుద్దీన్, కైరంకొండ వెంకటేష్, భాస్కర్ నాయక్, శివలింగం, తాళ్ళపల్లి చంద్రశేఖర్, కొత్త బాలరాజు, శ్రీనివాస్,పల్లెర్ల వెంకటేష్



,గుమిడెలల్లి రమేష్ , మహంకాళి సురేష్, కుంచం రాజు,తదితరులు

# జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి: దయాకరాచారి



చౌటుప్పల్ ఆగస్టు 6 వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎనలేని కృషి చేశారని తంగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దయాకరాచారి కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి దయాకరాచారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎంతో శ్రమించారని, రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎంవీ చారి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బొడ్డు ముత్యంరెడ్డి, 6వ వార్డు అధ్యక్షులు రావుల ముత్యాలు, ఉపాధ్యాయులు, ఢిల్లీ మాధవరెడ్డి, ఉడుగు మల్లేష్ గౌడ్, చీకూరి ప్రభాకర్, జిట్ట కృష్ణ, వీరేశం, లింగస్వామి, అస్లాం, తోకల సాయి, నాని, ఉదయ్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

# తార కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 07: సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తెలిపినారు.తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ప్రజల ఆత్మ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమ-ంలో ప్రధాన భూమిక పోషించి తెలంగాణ రాష్ట్రము ఆవిర్భవించక ముందే అశువులు బాసిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు యువత ముందుకు నడవాలని, ఆయన కలలు కన్న బంగారు తెలంగాణను సాధించుటకు మనమందరము చేయాలని, అప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. తెలంగాణ ప్రజల శ్వాస ప్రొఫెసర్ జయశంకర్ అని, అతడు తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా తొలి మరియు మలి ఉద్యమాలలో పాల్గొని వివాహము చేసుకొనకుండా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహా పురుషుడని, తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ పిత అని తెలిపినారు. ఆంధ్ర వలస పాలన నుండి తెలంగాణ గుర-ంముక్తి కలిగించి తెలంగాణ ప్రజలకు నీళ్లు నిధులు నియామకాలు



అందేటట్లుగా చేసిన గొప్ప మనిషి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి ,కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు డిఏలు ప్రకటించాలి: జాగటి యాకయ్య

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండలం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జాగటి యాకయ్య మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డిఏలు ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బదిలీలు,పదోన్నతులు నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలలకు పారిశుధ్య కార్మికులను నియమించనుండడం హర్షనీయమని అలాగే ప్రాథమిక పాఠశాలల్లో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పదోన్నతులకు బీఈడీ అర్హత ఉన్న ఉపాధ్యాయులను అనుమతించాలని జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. ఈ బదిలీలు పదోన్నతులు సజావుగా జరగడానికి ప్రభుత్వంతో, న్యాయ వ్యవస్థతో పలుసార్లు చర్చించి,ఒప్పించి ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడానికి వెన్నుదన్నుగా, సంధానకర్తగా నిలిచిన వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజవర్గ టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి సంఘ




నాయకులు, కార్యకర్తలు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు పల్లె మోహన్ రెడ్డి, త్రివేణి ప్రసాద్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వికటించి బాలింత మృతి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా బాలింత మృతి



చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన కొల్లు మానస(25) రెండవ కాన్పు కోసం ఆదివారం ఆస-ుత్రిలో చేరింది.సోమవారం ఉదయం 11 గంటలకు ఆపరేషన్ కాగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది.ఆపరేషన్ చేసి వెళ్లిపోయిన డాక్టర్ ఆమెను పట్టించుకోకపోవడంతో మానసకు తీవ్రమైన రక్తస్రావం జరగడంతో రాత్రి 8 గంటలకు ఆమె ప్రాణాపాయ స్థితికి చేరింది.దిక్కుతోచని స్థితిలో వెంటనే బంధువులు ఆమెను నల్గొండ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు మానసను పరీక్షించి అప్పటికే మృతి చెందిందని ప్రకటించడంతో మృతదేహాన్ని రామన్నపేట ఆసుపత్రికి తరలించి,ఆసుపత్రి ఆవరణలో బంధువులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. మృతురాలి బంధువుల ఆర్తనాధాలతో ఆసుపత్రి ప్రాంగణమంతా మార్మోగింది.డాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే మానస మృతి చెందిందని ఆమె బంధువులు ఆరోపించారు.ఆస్పత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీల పట్ల డాక్టర్ గత కొద్ది నెలల నుండి దురుసుగా ప్రవర్తిస్తుందని,విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని రోగులు, పలుమార్లు వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర జిల్లా అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తెలిపినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని పలువురు రోగులు ఆరోపించారు.ఈ కారణంగా మానసను కూడా ఆపరేషన్ చేసి పట్టించుకోకుండా తన డ్యూటీ సమయం అయిపోయిందని, తన సొంత ప్రైవేటు క్లినిక్ కు వెళ్ళిపోయిందని తెలిపారు. అధికారులకు ఫిర్యాదు అందిన వెంటనే చొరవ చూపినట్లయితే ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదని ఆవేదన వ్యక్త పరిచారు.ఇదిలా ఉండగా చౌటుప్పల్ లో ఉన్న తన ఆసుపత్రికి వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని చెప్పేదని,వేరేచోట పరీక్షలు నిర్వహించినట్లయితే తన వద్దకు



వచ్చిన రోగుల రిపోర్టును చూడకుండానే ముఖముపై విసిరేసేదని పలువురు గర్భిణీ స్త్రీలు తెలిపారు.ఇలాంటి డాక్టర్లు ఉండడం వల్ల గ్రామాల నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందడానికి ప్రజలు భయాందోళన చెందుతున్నారు.మానస మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులు,స్థానిక సీఐ వెంకటేశ్వర్లు మృతురాలి బంధువులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.అనంతరం శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. బాధ్యులపై చర్య తీసుకుంటాం డి సి హెచ్ ఎస్ చిన్న నాయక్ మానసకు ఆపరేషన్ చేసిన తర్వాత అధిక రక్తస్రావంతో పాటు ఊపిరితిత్తులు,గుండె సమస్యతో బాధపడుతుండడంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళమని సూచించడం జరిగిందని తెలిపారు.ఈ విషయమై పూర్తి సమగ్ర విచారణ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని తెలిపారు.

# ఆర్మూర్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



-చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఆర్మూర్ ఆగస్టు 06, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య , కమిషనర్ రాజు, తదితరులు ఉన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత. మహా మేధావులు. తెలంగాణ కోసం ఎనలేని కృషి చేసిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ అని ఆయన జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్. తెలంగాణ పట్ల. తెలంగాణ భాష పట్ల. తెలంగాణ ప్రజల పట్ల. ఎంతో పోరాటం చేశాడని తెలంగాణ వచ్చాక ఆయన జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు. కాంగ్రెస్ కౌన్సిలర్లు,వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరజీవిని అగౌరవపరచవద్దు.

వాస్తవ తెలంగాణ కోదాడ : తెలంగాణ రాష్ట్రంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చి తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన అమరజీవి పొట్టి శ్రీరాములును అగౌరవ పరచవద్దని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. సోమవారం రాత్రి స్థానిక కాశీనాదం ఫంక్షన్ హాల్లో వివిధ విభాగాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రిని స్థానిక సంఘ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయించిన ఘనుడన్నారు నేటికీ పొట్టి శ్రీరాములు ను తెలంగాణ ఆంధ్ర ప్రాంత ప్రజలు మరిచిపోలేరన్నారు హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చే ప్రతిపాదనను ప్రభుత్వం పునః పరిశీలించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు, కోశాధికారి తెల్లాకుల వెంకటేశ్వర్లు నాయకులు గరినె శ్రీధర్,



చెన్నకేశవరావు ఇమ్మడి రమేష్ నల్లపాటి శ్రీనివాసరావు వంగవీటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు నాలుగు డిఏలు ప్రకటించాలి

## –టీ ఎస్ యు టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు జాగటి యాకయ్య.

రామన్నపేట వాస్తవ తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు రామన్నపేట మండలం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జాగటి యాకయ్య మాట్లాడుతూ. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డిఏలు ప్రకటించాలని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బదిలీలు,పదోన్నతులు నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలలకు పారిశుధ్య కార్మికులను నియమించనుండడం హర్షనీయమని అలాగే ప్రాథమిక పాఠశాలల్లో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పదోన్నతులకు బీఈడీ అర్హత ఉన్న ఉపాధ్యాయులను అనుమతించాలని జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. ఈ బదిలీలు పదోన్నతులు సజావుగా జరగడానికి ప్రభుత్వంతో, న్యాయ వ్యవస్థతో పలుసార్లు చర్చించి,ఒప్పించి ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడానికి వెన్నుదన్నుగా, సంధానకర్తగా నిలిచిన వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజవర్గ టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి సంఘ




నాయకులు, కార్యకర్తలు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు పల్లె మోహన్ రెడ్డి, త్రివేణి ప్రసాద్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో ఇద్దరికీ గెజిటెడ్ జాబ్స్.!

రామన్నపేట వాస్తవ తెలంగాణ :ఇటీవలే %ు+ూజ% ప్రకటించిన %ూజుజు% ఫలితాలలో రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బోడ కళమ్మ- కృష్ణయ్య యొక్క ఇద్దరు కుమారులు బాలరాజు మరియు నవీన్ లు %=ఒదీ-ూజుజు% గెజిటెడ్ జాబ్స్ పొందారు. వీరిద్దరూ నిరుపేద చేనేత కుటుంబానికి చెందినవారు కావడంతో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇది విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తుందని పేర్కొన్నారు.పోస్టు: అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (గెజిటెడ్) : సివిల్ ఇంజనీరింగ్
ఎంచుకున్న విభాగం: %=ఒదీ% (రోడ్లు %ఒ% భవనాల శాఖ)
తండ్రి పేరు: బోడ కృష్ణయ్య
తల్లి పేరు: బోడ కళమ్మ
తండ్రి %ఒ% తల్లి వృత్తి : చేనేత వృత్తి (నేత కార్మికులు)
గ్రామం: లక్ష్మాపురం
మండలం: రామన్నపేట
జిల్లా: యాదాద్రి భువనగిరి




రాష్ట్ర ర్యాంక్:
బోడ నవీన్ (చిన్న కొడుకు) : 14
బోడ బాలరాజు (పెద్ద కొడుకు) : 62

# రెవెన్యూ అధికారుల అవినీతిపై... పోరాడుతున్న సామాన్యుడు.!?

**ఎమ్మార్వోలు చేసిన అవినీతి, అక్రమాలపై 4 సంవత్సరాల పోరాటం.!?**



**అవినీతిఅక్రమాలపై పోరాడుతున్న సామాన్యుడు ఉబ్బని రాజు.!?**

నల్లగొండ వాస్తవ తెలంగాణ : నల్లగొండ జిల్లాలోని 20 మండలాల తహసీల్దార్ గార్లు" ధరణి పోర్టల్ " ద్వారా వచ్చిన నిధులు, చేయని పనులకు సృష్టించిన అక్రమ బిల్లులపై విచారణ కోరమని, (527) జిరాక్స్ ప్రతులతో ఏసిబి డిజి గారికి పిర్యాదు చేసి సమగ్ర క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి, నిజ నిర్ధారణ చేసి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులని, దుర్వినియోగ పరచిన సంబంధికులకు చర్యలతో పాటు " రెవిన్యూ రికవరీ యాక్ట్ " ప్రకారం చర్యలతో వసూలు చేయాలనీ పిర్యాదు చేసాను, అప్పుడు వారు నా దరఖాస్తు ను గవర్నమెంట్ అఫ్ తెలంగాణా రెవిన్యూ (విజిలెన్స్ - ఎఎ) డిపార్ట్మెంట్ కి 19-05-2023న బదిలీ చేసారు, వారు నా దరఖాస్తు ను చీఫ్ కమీషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణా హైదరాబాద్ గారికి 15-06-2023న బదిలీ చేశారు, మళ్ళీ నా దరఖాస్తు ను కలెక్టర్ నల్లగొండ తేదీన 13-07-2023న బదిలీ చేసారు, దరఖాస్తు చేసి 16నెలలు గడుస్తున్నా అధికారులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, ఉద్యోగ విధులలో ఉండి నెల నెల జీతాలు తీసుకుంటూ,నెలల గడుస్తున్న ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ అవినీతి అధికారులను కాపాడుతున్నారని తేది :07-06-2024 న తెలంగాణా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి %జూ% గారికి మరియు తేది :11-07-2024 తెలంగాణా రెవిన్యూ మినిస్టర్ గారికి పిర్యాదు చేసిన వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేసారు,అధికారులు అవినీతికి పాల్పడడానికి ప్రభుత్వ కూడా ఒక కారణమని, వారు చేసిన అవినీతి అక్రమాలు బయటకు తీసి వరకు న్యాయభద్ధమైన పోరాటం చేస్తానని, త్వరలో హైకోర్టు లో కూడా తగిన ఆధారాలతో పిల్ వేస్తానని అన్నారు, తప్పు చేసింది ఎవరైనా సరే చట్టం ముందు అందరు సమానమే అని, ఎన్ని రోజులకైనా న్యాయమే గెలుస్తుందని న్యాయస్థానం పై గౌరవం ఉందని అన్నారు.

# రామన్నపేటలో తల్లిపాల వారోత్సవాలు



రామన్నపేట, వాస్తవ తెలంగాణ: మండలం లోని తుమ్మలగూడెం గ్రామం లో తల్లి పాల వారోత్సవాలు లో భాగంగా రామన్నపేట ప్రాజెక్ట్ అధికారిని వి వెంకటరమణ ముఖ్య అతిధి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గర్భిణీ బాలింతలకు బిడ్డ పుట్టిన గంటలోపు పట్టించే పాలలో ప్రోటీన్స్,మినరల్స్, కొవ్వు, చక్కర పదార్థాలు ఉంటాయని తెలిపారు. ఈపాలు పట్టించిన శిశువు కు మొదటి టికలాగా వ్యాధినిరోధ పాలు పనిచేస్తాయని తెలిపారు.అరునెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సమీరా మీర్జా, సెక్టార్ సూపర్ వైసర్ హేమలత, బాలమణి మరియు అంగన్వాడీ టీచర్లు మంజుల, సావిత్రి, సుజాత, రేణుక మరియు గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు



కోదాడ, వాస్తవ తెలంగాణ: కోదాడ కె .ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి దశ ఉద్యమ రథసారథి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ %చీ%.రమణారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఒడిదుడుకులలో సైతం చెదిరిపోని ధైర్యం ఇచ్చి, చీకటి తెరలను చీల్చి , తెలంగాణ సాధకుడై నిలిచిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అన్నారు. నేటి యువత జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి. పిచ్చి రెడ్డి, జి. నాగరాజు, వేముల వెంకటేశ్వర్లు, జి. యాదగిరి, మారం రెడ్డి ప్రభాకర్ రెడ్డి, యం.రత్నకుమారి, పి.రాజేష్, బి.రమేష్ బాబు, పి.తిరుమల, చంద్రశేఖర్, గోపికృష్ణ నరసింహారెడ్డి, కె.శాంతయ్య, బి.అన్వేష్, యస్. వెంకటేశ్వర చారి, ఆర్ .చంద్రశేఖర్, డి.ఎస్.రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదుచేయాలి



**– సస్పెండ్ అయిన సి.ఐ. రాంరెడ్డితో పాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లను పూర్తిగా తొలగించాలని ప్రజా సంఘాల డిమాండ్.**

**– ఐపిఓడబ్ల్యూ పెర్క సునీత, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి అధ్యక్షతన గబ్బిలాల పేటలో నిరసన**

షాద్నగర్ వాస్తవ తెలంగాణ :ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, షాద్ నగర్ లో వారం రోజుల కిందట బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులుగా బావించి, అదుపులోకి తీసుకున్న దళిత మహిళా కుటుంబాన్ని మగ పోలీసులు అమానవీయమైన శారిరక, మానసిక చిత్రహింసలకు గురిచేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల గబ్బిలాల పేటలోని అంబేద్కర్ సర్కిల్, నందమూరి నగర్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. భారత ప్రగతిశీల మహిళా సంఘం(ఐపిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, స్థానిక బస్తీ ప్రజలు, మరియు పాత్రకేయులు పాల్గొన్నారు. తాము నేరం చేయకున్న, బలవంతంగా దొంగతనం నేరాన్ని ఒప్పించే క్రమంలో తన కన్న కొడుకు ముందే తల్లిని కొట్టి, కొడును తల్లి చూస్తుండగా దారుణంగా కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. థర్డ్ డిగ్రీ హింసాపూరితమైన చర్యల ద్వారా కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్చ పోగా, పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఆర్.ఎం.పి. నాగేందర్ అనే ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటా హుటిన తరలించారని అన్నారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో అవస్థతకు గురైయ్యిందని పేర్కొన్నారు. వెంటనే ఆ కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ పట్టణం, అంబేద్కర్ కాలనీకి చెందిన సునిత, భీమయ్య అనే దళిత దంపతులను పోలీసులు ఓ దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకొని, చిత్రహింసల పాలుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పోలీసు చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసు లకు ఫిర్యాదు చేశాడని, తమ ఇంట్లో 22 తులాల బంగారం, రెండు లక్షల రూపాయల దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ రామ్ రెడ్డి తోపాటు రఫీ, మోహన్ లాల్, కరుణాకర్, అఖిల, అనే మొత్తం ఐదు మంది పోలీసులు సునిత, భీమయ్య దంపతులను మొదట అదుపులోకి తీసుకొని విచారించి, 30 వ తేదీన భర్త భీమయ్యను, భార్య సునీత తో పాటు తొమ్మిదవ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కన్న కొడుకు జగదీష్ ను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో ఇంటరాగే షన్ పేరుతో సభ్య సమాజం సీగ్గుపడేలా దుర్మార్గమైన చర్యకు పాల్పడిన సిఐ రాంరెడ్డి తోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లు చేసిన చిత్రహింసలకు పోలీసు హోంశాఖను తనపరిధిలోనే ఉంచుకొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నైతిక బాద్యత వహించాలని డిమాండ్ చేశారు. ఉపశమనం కలిగించే సస్పెండ్ లాంటి చర్యలతో దళిత జాతిని సంతృప్తి పరచలేరని, ఏమాత్రం ప్రజా ప్రభుత్వం అనుకున్న వెంటనే పోలీశాఖ నుండి బాద్యులైన పోలీసులను బహిష్కరించాలని అన్నారు. తక్షణం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో చైల్డ్ అరాచ్ మెంట్ కేసులు నమోదుచేసి, జైలుకు పంపాలని నినదించారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ ప్రభుత్వం, తన మనువాద అగ్రకుల బావాజాలాన్ని వదిలివేసి, అర్ధరాత్రి బట్టలు విప్పించి, కాళ్ల మధ్యన రోకలి బండలు పెట్టి, బూటు కాళ్లతో తొక్కుతూ, వివస్త్రను చేసి, కన్న కొడుకు జగదీశ్వర్ ముందే తనతల్లి సునీతాను చితకబాదిన వారిపట్ల కఠినంగా వ్యవహారించాలని అన్నారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే మహిళలపట్ల యమకింకరులుగా మారడం అమానుషం అన్నారు. అవినీతి ఒప్పందంలో బాగంగా ఇంతంటి దారుణానికి ఒడిగట్టడానికి కారణమైన ఫిర్యాదుదారుడు నాగేందర్ పై కూడ చట్టపరమైన చర్యలు గైకొనాలని ముక్త ఖంఠంతో నినదించారు. బాదిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ ద్రావిడ, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) షేక్ షావలి, ఎమ్మార్పీఎస్ మబ్బు అంజయ్య, టిఎస్ఎస్ఎస్ మహ్మద్ జావేద్ పాషా, బుడుగ జంగం త్రుపాటి లలిత, ఫాతిమా, నాగారం శారద, అనిత, మంజుల, కళావతి, నిర్మల, అరుణ, చికెన్ యాదగిరి, మటన్ యాదగిరి ప్రజాసంఘాలు, స్థానిక గబ్బిలాల పేట బస్తీ వాసులతో పాటు పాత్రకేయులు మేడస్వామి, సిద్దులు, చీటూరి కుమార్, సుదగాని వెంకటేష్, కొన్నె శ్రీనివాస్, సాగ వెంకటేష్ రాంమడుగు రాజు, ఆకునూరి ప్రశాంత్, విజయ్, మాచర్ల కుమార్ తధితరులు సంఘీభావం తెలియజేస్తూ డిమాండ్ చేశారు.

# ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛతనం పచ్చదనం.




రామన్నపేట వాస్తవ తెలంగాణ : రామన్నపేట మండలం కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు..ఈ సందర్భంగా రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజ రెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, నాయకులు వనం చంద్రశేఖర్, గుత్తా నర్సిరెడ్డి,అయ్యాడ నర్సిరెడ్డి తిమ్మ పురం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794